APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 06 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 301 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

2 లో..



25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

2 లో..

# ఎన్నికలు వచ్చే నెలలో..





## స్థానిక సంస్థల సమరానికి స్టేట్ కేబినెట్ ఆమోదం

- నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- మంత్రివర్గ భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైలో ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్ష తన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యా శాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ

మిగతా 2వ పేజీలో..




# మరో పెద్దన్న

- ఎదురుకాల్పుల్లో మరో అగ్రనేతను కోల్పోయిన మావోయిస్టు పార్టీ
- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. అగ్రనేత సింహాచలం మృతి
- నంబాల మరణం తర్వాత నెలలోపే కీలకనేత హాతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసులు ప్రకటన

2 లో..

## నెల్లూరులో నలుగురికి కరోనా లక్షణాలు

- అనంతలో ఓ మహిళకు కరోనా పాజిటివ్



2 లో..

# ఇయ్యాల ఈటెల వంతు!

- నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ
- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్‌కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి



మిగతా 2వ పేజీలో..



## పోలీసుల టార్చర్‌తో యువకుడు మృతి

- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**న్యూఢిల్లీ :**

పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్ర నగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన

మిగతా 2వ పేజీలో..

# జలసౌధలో జాదూలు!

- తెలంగాణ ఇరిగేషన్ శాఖలో కొందరు ఇంజినీర్ల ఇష్టారాజ్యం
- నిధులకు ఏమాత్రం ఢోకాలేని పెన్నిధి నీటి పారుదల శాఖ
- ఈ శాఖలో మొత్తం 15వేల మంది ఇంజనీర్లు పనిచేస్తున్న నేపథ్యం.
- బదిలీలు, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు అంతా వారి ఇష్టారాజ్యం
- కట్టడికి ఐఏఎస్‌ను అడ్మినిస్ట్రేటివ్ అధికారిని నియమించాలని డిమాండ్
- వాలంటరీ నుంచి చక్రం తిప్పుతున్న మహిళా అధికారి?
- ఇప్పటికే ఆమెపై ఉన్నస్థాయికి అనేక ఫిర్యాదులు?
- షాడోగా వ్యవహరిస్తున్న ఆమెపై విచారణ జరపాలని డిమాండు
- ఏళ్లతరబడి కోరుతున్నప్పటికీ పట్టించుకోని ప్రభుత్వ అధికారులు
- ఇరిగేషన్ మంత్రికి, ముఖ్య కార్యదర్శికి వినతులు



**చెన్నూరి అన్వేషి- (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త):**

అక్కడ ఇంజినీర్లదే ఇష్టారాజ్యం! కర్త, కర్మ, క్రియ అన్నీ వారే! అక్కడ ఒక ఇంజినీరును నియమించాలన్నా, బదిలీ చేయాలన్నా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నా లేక వద్దనుకున్నా ఇంజినీరింగ్ అధికారి మాత్రమే చేయాలి! ఆ విధానమే వారికి బలంగా, వరంగా మారింది. అదే తెలంగాణ నీటిపారుదల శాఖ!! వేల కోట్ల రూపాయల్లో అవినీతి జరుగుతున్నదని ఆరోపణలు వచ్చినా, వాటిని ఎత్తిచూపుతూ విజిలెన్స్ కమిషన్ చర్యలకు సూచిస్తున్నా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిజనిర్ధారణ చేసినా ఆఖరుకు అవినీతి నిరోధక శాఖ కొందరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నా పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణకు వ్యవసాయమే ప్రధాన రంగం. అందుకే వరుస ప్రభుత్వాలు నీటిపారుదల శాఖకు వేల కోట్ల నిధులు

మిగతా 2వ పేజీలో..

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు


- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ



మిగతా 2వ పేజీలో..



## అయోధ్యలో మరో అద్భుత ఘట్టం

- రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ఠ

**అయోధ్య :**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్టించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ

మిగతా 2వ పేజీలో..

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ఏపిని అగ్రగామిగా నిలబెడతాం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మరువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిన బాబు



**అమరావతి :**

వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి

మిగతా 2వ పేజీలో..



## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు

2 లో..

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు.

## పసికందులను పడేయడం దారుణం

- వారికోసం అక్కడక్కడా ఊయలలు ఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క

**హైదరాబాద్- నీలగిరివార్త :**

త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేం దుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా ఆ ఊయలలో వది లేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం



మిగతా 2వ పేజీలో..



## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ

**బెంగళూరు :** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

2 లో..

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**జోగులాంబ గద్వాల :**

గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల



మిగతా 2వ పేజీలో..



## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

- కేబినెట్ భేటీకి వెళుతుండగా అలసట

**హైదరాబాద్ :** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు.

2 లో..

నీలగిరి వార్త
శుక్రవారం
06- 06- 2025

# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

**ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ :** పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడిం చారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయం సమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# పోలీసుల టార్చర్‌తో యువకుడు మృతి

మొదటి పేజీ తరువాయి

కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

# మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత



**హైదరాబాద్ :** తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు.ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినెట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

# సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

- **సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక**
- **వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ**

**న్యూఢిల్లీ :** మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు.

# నెల్లూరులో నలుగురికి కరోనా లక్షణాలు

**నెల్లూరు :**నెల్లూరులో కరోనా కలకలం సృష్టిస్తోంది. నలుగురికి కరోనా లక్షణాలు ఉన్నట్లు- జీజీహెచ్ సిబ్బంది గుర్తించారు. అనుమానితుల నమూనాలను వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్ కి పంపినట్లు- వైద్యాధికారులు తెలిపారు. దీంతో చుట్టుపక్కల జనాలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా అనంతపురం జిల్లాలో కరోనా కేసు నమోదయ్యింది. జిల్లాలో ఇది తొలి కేసు. అనంతపురంలోని పాతూరుకు చెందిన ఓ మహిళకు జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరగా.. అనుమానంతో కరోనా -టె-స్ట్ నిర్వహించారు. డాక్టర్లు అనుమానించినట్లే ఆమెకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు మహిళ చెప్పినట్లు- తెలుస్తోంది. ఇక జిల్లాలో కొవిడ్ కేసు నమోదు అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు.

# పసికందులను పడేయడం దారుణం

మొదటి పేజీ తరువాయి

కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్ నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు.

# ఎదురుకాల్పుల్లో మరో అగ్రనేత హతం

- **ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. అగ్రనేత సింహాచలం మృతి**
- **నంబాల మరణం తరవాత నెలలోపే కీలకనేత హతం**
- **సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన**

**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీనరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.



# జలసౌధలో జాదూలు!

మొదటి పేజీ తరువాయి

వెచ్చిస్తూ వచ్చాయి. జీతాలు కూడా అదే స్థాయిలో చెల్లిస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వాహన సదుపాయం కల్పిస్తున్నారు. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు అన్ని ప్రభుత్వాలకూ ప్రాధాన్య రంగంగానే ఉంటూ వచ్చింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన ఈ దశాబ్ద కాలంలో పలు ఆర్థిక సంస్థలు, బ్యాంకుల నుంచి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రుణాలు తీసుకుంటున్నాయి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కేఎల్ఐపీ) అప్పుల కోసం ఏకంగా కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా గ్రాంట్లు తీసుకుంటున్నారు. దీంతో సాగునీటి పారుదల శాఖలో నిధులకు ఇబ్బంది అనేదే లేకుండా పోయింది. సరిగ్గా ఈ విషయమే ఆ విభాగంలో పనిచేస్తున్న ఇంజినీర్లకు వరంగా మారిందనే చర్చ నడుస్తోంది లష్కర్‌మొదలు ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) వరకు సుమారు పదిహేను వేల మంది వరకు నీటిపారుదల శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో లష్కర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌ను మినహాయిస్తే 13వేల మంది వరకు ఇంజినీర్లు ప్రధాన కార్యాలయంతో పాటు క్షేత్రస్థాయి వరకు విధుల్లో ఉన్నారు. గతంలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో అక్రమాలు పెద్ద ఎత్తున వెలుగు చూశాయి. ఆ తరువాత ప్రత్యేక రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. దేశంలో అతి పెద్ద కుంభకోణంగా ఇది అపఖ్యాతి మూటగట్టుకున్నది. తెలంగాణ విజిలెన్స్ కమిషన్ తొలి విడతగా 57 మంది ఇంజినీరింగ్ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బారాజ్ మరమ్మత్తుకు అయ్యే వ్యయాన్ని సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీ ఎల్ అండ్ టీ పీఈఎస్ జాయింట్ వెంచర్ నుంచి వసూలు చేయాలని నీటి పారుదల శాఖకు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ ఒక్క ప్రాజెక్టు కాకుండా చాలా ప్రాజెక్టులలో ఇంజినీర్లు జేబులు నింపుకోవడం తప్ప నాణ్యత విషయంలో ఏమాత్రం పట్టింపు లేకుండా ఉన్నారనే విమర్శలు చాలా కాలం నుంచీ ఉన్నాయి. ఇంజినీర్ల తప్పిదాలపై ఎన్ని విచారణలు జరిగినా,ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా విజిలెన్స్ కమిషన్ సిఫారసులు చేసినా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిజ నిర్ధారణలు చేసినా కఠిన చర్యలు తీసుకున్న ఉదంతాలు మాత్రం పెద్దగా కనిపించడం లేదు. దీని వెనుక చాలా విషయాలు ఉన్నాయని సాగు నీటి పారుదల శాఖ ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. గతంలో శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో అక్రమాలు పెద్ద ఎత్తున వెలుగు చూశాయి. ఆ తరువాత ప్రత్యేక రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. దేశంలో అతి పెద్ద కుంభకోణంగా ఇది అపఖ్యాతి మూటగట్టుకున్నది. తెలంగాణ విజిలెన్స్ కమిషన్ తొలి విడతగా 57 మంది ఇంజినీరింగ్ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుదీర్ఘమైన సిఫార్సులు చేసింది. ముమ్ముందు ఇలాంటి అక్రమాలుఅవినీతి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడిషియల్ ఎంక్వైరీ జరుగుతున్నందున ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలా? వద్దా? అనేదానిపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నది. ఒకవేళ చర్యలు తీసుకుంటే జ్యుడిషియల్ ఎంక్వరీపై ప్రభావం చూపిస్తుందా? అనే అంశంపై న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని మాజీ ఇంజినీర్లు సూచిస్తున్నారు.

**ఐఏఎస్‌ను అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియామకం చేయరా?**

కార్యదర్శి స్థాయి ఐఏఎస్ అధికారిని ఎర్రమంజిల్‌లోని జలసౌధలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించాలనే అభిప్రాయం కొన్నేళ్లుగా ఉన్నది. ఇదే విషయాన్ని సచివాలయంలోని నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న కొందరు అధికారులు పలు సందర్భాలలో మంత్రి, ముఖ్య కార్యదర్శి చెవులకు చేరవేశారని అంటున్నారు. అక్రమాలు, అవినీతి పనులకు అడ్డుకట్ట వేయాలంటే ఐఏఎస్ అధికారికి పరిపాలన బాధ్యతలు అప్పగించాలని ఒత్తిడి పెంచారు కూడా.కాళేశ్వరం ప్రాజెక్టు తప్పిదాలు ముమ్ముందు పునరావృతం కాకుండా ఉండేందుకు, ప్రజాధనం దుర్వినియోగం అరికట్టేందుకు అడ్డుకట్ట పడాల్సిందేనంటున్నారు. పరిపాలనా విభాగం నుంచి బదిలీపై వెళ్లి, రాజేంద్రనగర్ వాలంటరీలో పనిచేస్తున్న ఒక మహిళా అధికారి ఇప్పటికీతన హవాకొనసాగిస్తున్నట్లు జలసౌధ సిబ్బంది అంటున్నారు. అక్కడినుంచే ఆమె తనకు సంబంధం లేని పరిపాలన విభాగాన్ని శాసిస్తున్నారని చెబుతున్నారు.ఆమెకు సన్నిహితంగా ఉన్న కొందరు అధికారులు, సిబ్బంది ఆదేశాలను అమలు చేస్తుంటారని తెలిసింది. షాడోగా వ్యవహరిస్తున్న ఆమెపై విచారణ జరపాలని ఇంజినీర్ ఇన్ చీఫ్ కు ఫిర్యాదులు వెళ్లాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# ఎన్నికలు వచ్చే నెలలో..

మొదటి పేజీ తరువాయి

నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా.. పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇయ్యాల ఈటెల వంతు!

మొదటి పేజీ తరువాయి

రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

# ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

మొదటి పేజీ తరువాయి

కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అనే రైతులను రిమాండ్‌కు తరలించారు.

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు.రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు.

# మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు-, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- **స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి**
- **ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు**
- **బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ**

**బెంగళూరు :** చిన్నస్వామి స్టేడియం తొక్కిస లాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని 56మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టీరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- **హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు**
- **ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు**

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# అయోధ్యలో మరో అద్భుత ఘట్టం

మొదటి పేజీ తరువాయి

తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది. జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆంజనేయ సేవా ట్రస్ట్ నిర్వహించింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రామ దర్బార్ విగ్రహాలకు (రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు) ప్రాణ ప్రతిష్ఠతో పాటు మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం 6-6-2025




# ఘుగర్ ప్యాక్టరి రైతులను మోసం చేసిన కూటమి నాయకులు!?

నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో



సిఎం రమేష్ తో సహా కూటమి నాయకులు అనకాపల్లి జిల్లాలోని గోవాడ ఘుగర్ రైతులను పచ్చిగ మోసం చేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి,వెంకన్న పేర్కొన్నారు గురువారం అయిన ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది అయినా ఒకప్పుడు సహకార రంగానికి రోల్ మోడల్గా నిలిచి నేడు శిధిలా వస్థకు చేరిన గోవాడ (చోడవరం) చక్కెర కర్మాగారాన్ని పట్టించు కోవక పోవడం అత్యంత దుర్మార్గపు చర్యని అన్నారు,అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా గెలిచిన వెంటనే ఘుగర్ ప్యాక్టరిని ఆధుని కరణ చేస్తామని జిల్లాను పరిశ్రమల హాబ్బుగ మారుస్తామని చెప్పి ఈ ప్రాంతంలోని రైతు ఓట్లు దండుకున్న పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ గాని కూటమి నాయకులు గాని నోటికి స్టీకర్లు అంటించు కోని తిరుగు తున్నారని తెలిపారు గతంలో ఉత్పత్తి జరిగిన చక్కెర, మొలసిస్, విద్యుత్ ఉత్పత్తి వలన వస్తున్న డబ్బులనే సభ్య రైతులకు, కార్మికులకు అరకొరగా ఫాక్టరీ యాజమాన్యం భకాయిలు చెల్లిస్తుందని తెలిపారు.సహకార రంగంలో నడుస్తున్న చక్కెర కర్మాగారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి ఒక్క రూపాయి కూడా సహకారం రాక పోగా నేతలు మాటలు నీటి మూటల్లాగ మిగిలి పొయాయని తెలిపారు చోడవరం,మాడుగుల నియోజక వర్గాల్లో అత్యదిక మంది రైతులు వరి చెరుకు పండిస్తుండగా కూటమి నాయకులు మాత్రం డిస్టనరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని నమ్మిస్తున్నారని తెలిపారు ఈప్రాంతంలోని రైతులు మొక్కజొన్న పంటను పండిస్తారా!.ఆపంట ఈప్రాంతంలో భూములు వాతావరణం అనుకూలిస్తుందా! లేదా అనేది అవగాహన లేకుండా మాట్లాడాటం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం రైతులను,కార్మికులను దృష్టిలో ఉంచుకొని 5 ఏళ్లలో రూ.89 కోట్లు మంజూరు చేసి నిధులు రప్పించగా ఇప్పుడు 2023-24 సీజన్లో చెరుకు సప్లై చేసిన రైతులకు ఇంకా చెల్లించవలసిన టన్నుకు రూ.150 కూడా పూర్తిగా అందరికీ ఇవ్వలేదని అన్నారు అంతే కాకుండా గత సీజన్లో 2024-25 లో లక్ష 7 వేల టన్నులు చెరుకు క్రేషింగ్ జరపగా దానిలో జనవరి 21 నుండి ఫిబ్రవరి 4 వరకు మాత్రమే మొదట పేమెంటుగా టన్నుకు రూ. 3 వేలు చొప్పున పేమెంట్ చేశారని తెలిపారు ఆతర్వాత ఏప్రిల్ 10 వరకు ఫ్యాక్టరీ క్రేషింగ్ జరిగినా రైతులకు ఇంకా పేమెంట్లు ఇవ్వలేదని తెలిపారు. ఫ్యాక్టరీలో సొమ్ము ఉంటే ఏమైనా చేయవచ్చు. ప్రభుత్వ సహకారం ఉంటే రైతులను కార్మికులను ఆదుకోవచ్చునని తెలిపారు.భవిష్యత్తు పరిస్థితి అంధ కారమని తెలిసినా దశాదిశా ముందుకు ఎలా సాగుతుందని అన్నారు జూన్ నెల వచ్చినా చెరుకు పంట సాగుచేయాలో వద్దో తెలియని అయోమయం పరిస్థితిలో రైతులు ఉన్నారని తెలిపారు. క్రేషింగ్ సీజన్ కు ముందు ప్రతి 15 రోజులకు పేమెంట్లు ఇస్తామని, ప్రభుత్వం నుండి నిధులు తీసుకొస్తామని హామీలు ఇచ్చిన సిఎం రమేష్ ఆచరణలో అది శూన్యమన్నారు కార్మికులకు నెలలు తరబడి జీతాలు ఇవ్వకపోగా అన్ సీజన్ పేరిట ఎక్కువ మంది కార్మికులను ఇంటికే పరిమితం చేయడంతో భార్య పిల్లలతో బతకలేక, బ్రతుక బండిని ఈదలేక, అసలు ఉద్యోగం ఉందో లేదో జనాలకు చెప్పుకోలేక కొందరు ఫార్మా కంపెనీల్లో జాయిన్ అవుతు న్నారని తెలిపారు. మరి కొంత మంది అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గోవాడ ఘుగర్ రైతులను పచ్చిగా మోసం చేసిన పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ కూటమి నాయకులు నిసిగ్గుగా ప్రజల్లో తిరుగున్నారని తెలిపారు రైతులను మోషం చేసిన ఏపార్టీ నాయుకులకు అయిన చరిత్రలో పుట్టగతులు ఉండవని తెలిపారు, ఇప్పటికైనా ఇచ్చిహమిలు అమలకు క్రుషి చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు,

# హుకుంపేట రోడ్డు విస్తరణకు శ్రీకారం

## ఆనందోత్సవంలో ప్రజలు

హుకుంపేట నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో



హుకుంపేట ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో ఈ ప్రాంతీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా ప్రకటించినప్పటి నుండి మండల కేంద్రాలకు జనసంచారం ఎక్కువ రావడంతో వాహన రద్దీ కూడా రోజురోజుకీ పెరుగుతుండడం వలన ఒకవైపు ట్రాఫిక్ అంతరాయం మరోవైపు ఇరుకు రహదారుల వలన ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి జిల్లా మొత్తం అన్ని మండల కూడలిలో రోడ్డు విస్తీర్ణ పనులు ప్రారంభించారు. ఈ తరుణంలో హుకుంపేట లో కూడా రోడ్డు విస్తరణ కు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే అభివృద్ధి అడ్డుకునేందుకు కొంతమంది దుష్టశక్తులు గతంలో ప్రతిసారి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని అడ్డుకోవడం వలన తాత్కాలికంగా ఆగింది. అయితే అభివృద్ధిని ఎవరు ఆపలేరు,ఎన్ని దుష్టశక్తులు ఎంత రాజకీయాలు చేసిన రోడ్డు విస్తరణ ఆగదనేది నేడు స్పష్టమైంది, దీనికి నిదర్శనం నేడు ఇప్పటికే కొన్ని మండలాల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టడమే. ఏదేమైనప్పటికీ హుకుంపేట ప్రధాన కేంద్రంలో రహదారి వెడల్పుకు ప్రజలు స్వాగతిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు కూడా స్పష్టమైన నిర్ణయంతో రోడ్డు విస్తీర్ణం చేయడం పనులు ఎలా ప్రారంభించాలి, ఏటువంటి చర్యలు తీసుకోవాలి అనే దానిపై దృష్టి సారించారు.

# ఘనంగా వన మహొత్సవం



మంచంగిపుట్టు. నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ సముదాయము లో పరిసరాలను శుభ్రపరిచి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సీతమ్మ, పాటిపోయిన సత్యనారాయణ ఉపాధ్యక్షులు కిలో సన్యాసమ్మ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలో బలరాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగత్ రాయి, కార్యదర్శి వి సూర్యనారాయణ మూర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ సిబ్బంది, తహసిల్దార్ నరసమ్మ ,వి చిన్నాన్న, ఎండిఓ టి సూర్యనారాయణ, పంచాయతీ పంచాయతీ కార్యదర్శి లు వై వెంకటేశ్వరరావు ఏపీఓ ఎంజిఎన్ఆర్జిఎస్, మండల ఇంజనీరింగ్ అధికారి చల్లా మురళీకృష్ణ పాల్గొన్నారు.

# సి ఆర్ డి ఏ సమీక్ష సమావేశంలో స్పీకర్ శ్రీ అయ్యన్న



అమరావతి, ఉత్తరాంధ్ర బ్యూరో

నూతనంగా నిర్మించనున్న అసెంబ్లీ భవనం, ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ ఆవరణలో పెండింగ్లో ఉన్న పనులు మరియు మంత్రులు, ఎమ్మెల్యేల క్వార్టర్స్ నిర్మాణ పనులపై అసెంబ్లీ హాల్ 1 లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఆర్డీఏ కన్సల్టెంట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ ప్రతినిధుల నూతన అసెంబ్లీ భవన నిర్మాణంపై ప్రెజెంటేషన్ ఇచ్చి వివరణలందించారు. ఈ వివరాలను పరిశీలించిన స్పీకర్ పలు సూచనలు చేశారు. అదే విధంగా, ప్రస్తుతం అసెంబ్లీ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అన్నెక్సు భవనాన్ని ఒక నెలలోపు, ఎమ్మెల్యే క్వార్టర్లను ఏడాది లోపు పూర్తి చేస్తామని సీఆర్డీఏ అధికారులు స్పీకర్ కి హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో స్పీకర్ తో పాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ , అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ , సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొత్త వీధిలో (క) నీటి కష్టాలు


## ఊటగడ్డ నీటితో దాహం తీర్చుకుంటున్న ఆదివాసీలు
## చోద్యం చూస్తున్న అధికారులు!
## స్పందించని ప్రజా ప్రతినిధులు?
## సమయం పడుతుంది గాబరా పడితే ఎలా అంటున్న పంచాయితీ కార్యదర్శి!?

నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో





గొంతెండుతోంది మహాప్రభో కనికరించి తాగునీటి సౌకర్యం కల్పించాలంటూ ఆదివాసీలు చేతులు ఎత్తి మొక్కుతున్న ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు సైతం స్పందించకపోవడంతో ఆదివాసి గిరిజనుల వెతలు వర్ణానాతీతంగా మారాయి. సుమారు పది కుటుంబాల ఆదివాసీ గిరిజనులు తాగునీటి సౌకర్యం లేక ఊటగడ్డ నీటిని వినియోగించుకుంటూ తమ ప్రాణాలు కాపాడుకుంటున్నారు. వేసవి వస్తే ఆ ఊట గడ్డ కాస్త ఎండిపోతే తాగునీటి కోసం కాలినడకన పక్క గ్రామానికి వెళ్లి పొలాల్లో ఉన్న నీటిని తెచ్చుకోవలసిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై అధికారులకు తెలిపిన స్పందించకపోవడంతో పాత్రికేయులను ఆశ్రయించగా ఆ విషయం తెలుసుకున్న కోనాం పంచాయతీ కార్యదర్శి విలేకరులకు చెబితే ఏమవుతుంది మీరు గవరపడినంత మాత్రాన పని జరగదు సమస్య పరిష్కరించాలంటే సమయం పడుతుంది అని చెప్పడం గమనార్హం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కోనాం పంచాయతీలోని కొత్త వీధి గ్రామంలో తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రానికి సుమారు 42 కిలోమీటర్ల దూరంలో గల ఈ గ్రామంలో సుమారు 12 కుటుంబాల ఆదివాసి గిరిజనులు సుమారు 37 ఏళ్లుగా స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్నారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన అధికారులు, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇల్లా కోలనీ సైతం మంజూరు చేశారు. కానీ తాగునీటి సమస్య పరిష్కరించేందుకు బోరు కానీ పైప్ లైన్ సైతం ఏర్పాటు చేయలేదు. దీంతో గ్రామస్తులు ఊట గడ్డ నీరు తాగుతూ దాహీర్తిని తీర్చుకుంటూ అనారోగ్యాల పాలై ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఇటీవల జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు సైతం ఈ గ్రామంలో అమలు జరగలేదు. ఈ గ్రామానికి మంజూరైన మంచినీటి పథకాన్ని సైతం అధికారుల నిర్లక్ష్యంగా అమలు చేయలేదని ఆరోపణలు లేకపోలేదు. రాజకీయ గ్రహణంతో గ్రామానికి మంజూరైన బోరును సైతం పక్క గ్రామంలో తీశారు. తమకు తాగునీటి సౌకర్యం కల్పించాలని వారు చేతులెత్తి మొక్కుతున్న అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు సైతం స్పందించకపోవడం గమనార్హం. ఎక్కడో మారుమూల కొండ కోనల్లో అనుకుంటే పొరపాటే, మైదాన కేంద్రానికి అనువైన రహదారికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరికి తాగునీరు పూర్తిస్థాయిలో అందరం లేదు. వేసవి మొదలైతే చాలు ఊట గడ్డలు సైతం ఎండిపోయి తాగునీరు లభ్యం కావడం లేదు.ఇటీవల గ్రామానికి మంచినీటి పథకం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి అని చెప్పి బోరు బావి సైతం తీసే ప్రయత్నాలు జరిగాయి. బోరు తీస్తుండగా ఆ భూమి నాది అక్కడ బోరు తీసే వీలులేదని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి ఫోన్ చేయగా ఆమె బోరు తీయించడం నిలిపివేశారు. ప్రభుత్వం అధికారులు ఆ గ్రామాన్ని గుర్తించి మంచినీటి పథకం మంజూరు చేస్తే ఓ భూ వ్యాపారి ఫోను ద్వారా పనులు నిలిపివేయడంపై పలు అనుమానాలు తాగిస్తున్నాయి. వాస్తవంగా ఆ భూములు సుమారు 30 ఏళ్లుగా అక్కడే నివసిస్తున్న గిరిజనుల ఆధీనంలో సాగులో ఉన్నాయి. ఆదివాసీలు జీడి తోటలు పెంచుకొని వాటి ద్వారా వచ్చే పనసాయాన్ని అనుభవిస్తూ జీవిస్తున్నారు. ఎల్సిసి, ప్రభుత్వ భూమిని గిరిజనులు సాగు చేసి జీవిస్తుంటే అది తాను కొనుగోలు చేశానని తనకు చెందినదని భూ వ్యాపారి చెబుతూ తప్పుడు నివేదికను సమర్పి స్తున్నారు. ఈ సమస్యపై గిరిజనులు ఉన్నతాధికారులను ఆశ్రయించగా భూమి వ్యాపారికి మంజూరు చేసిన పాసుపుస్తకాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను రద్దు చేశారు, రద్దు చేసిన ఆదేశాలను సైతం గిరిజనులు అధి కారులకు చూపిస్తున్న అధికారులు స్పందించకపోవడం విచా రకరం.



తాగునీటి సరఫరా పనులను నిలిపివేసిన భూ వ్యాపారి తన వద్ద ఏ ఆధారాలు ఉన్నాయో అధికారులకు చూపకపో యినా అధికారులు భూ వ్యాపారికి సహకరిస్తూ గిరిజనులను భూ వ్యాపారి వద్దకు వెళ్లి మాట్లా డమని సూచించడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు తాగునీరు అందించాలని గ్రామానికి చెందిన, బాలరాజు, చంటి, సత్యరావు, తో పాటు గ్రామాలకు చెందిన మహిళలు కోరుతున్నారు.

# ఇథనాల్ కంపెనీ అనుమతులు ఉపసంహరించుకోవాలి

## తెలంగాణ రైతు సంఘంఅధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డిమాండు
## పర్రిశమనువ్యతిరేకిస్తూ 12 గ్రామాల ప్రజలు 10 నెలలుగా ఆందోళన
## రైతులను అరెస్టు చేసి 40 మందిపై పోలీసు కేసులు నమోదు
## గురువారం గ్రామసభలో కూడ మరి కొందరిని అరెస్ట్ చేసే ప్రయత్నం

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త



జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పర్రిశమను వెంటనే ఉపసంహరించు కోవాలనితెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. అరెస్టు చేసి రిమాండ్కు పంపిన రైతులను వెంటనే విడుదల చేయాలని.. వారిపై పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలని తమ ప్రకటనలో అన్నారు. అంతేకాదు మరికొందరిని అరెస్టు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు సుదర్శన్ రావు, సాగర్ పేర్కొన్నారు.

**పర్రిశమను వ్యతిరేకిస్తూ 12 గ్రామాల ప్రజలు 10 నెలలుగా ఆందోళన**

ఇథనాల్ పర్రిశమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 12 గ్రామాల ప్రజలు గత పది నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్నారని సుదర్శన్ రావు, సాగర్ తమ ప్రకటనలో తెలిపారు. జనవరి, ఫిబవరిలో దాదాపు 20 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేయడంతో పర్రిశమను ఏర్పాటు చేయనివ్వము అని ప్రభుత్వం ద్వారా రైతులకు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారని వారు గుర్తుచేశారు.కానీ కంపెనీ యాజమాన్యం జూన్ 2వ తేదీ అర్ధరాత్రి జేసీబీలు, కంటైనర్లు, ట్రిప్పర్లతో పాటు కూలీలను తీసుకొని రావడమే కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందారని అన్నారు రైతు సంఘం ప్రతినిధులు. తమను మోసం చేశారని ప్రజలు పెద్ద ఎత్తున బుధవారం పర్రిశమ ఏర్పాటు చేసే ప్రాంతానికి నిరసన తెలిపేందుకు వెళ్లారు. అయితే అక్కడ ఉన్న బౌన్సర్లు, కూలీలు వాళ్లను అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొందని సుదర్శన్రావ ,టి సాగర్ తెలిపారు.

**రైతులను అరెస్టు చేసి 40 మందిపై కేసులు నమోదు**

రైతులను అరెస్టు చేసి మానవపాడు పోలీస్స్టేషన్లో ఉంచి 40 మందిపై కేసులు నమోదు చేశారని సుదర్శన్రావు, సాగర్లు పేర్కొన్నారు పెద్దధన్వాడ,చిన్న ధన్వాడ గ్రామాల కు సంబంధించిన 12 మందిని రిమాండ్కు పంపించారని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేయొద్దని ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీ చార్జి, అక్రమ అరెస్టులు సరైనది కాదన్నారు. గురువారం కూడా గ్రామసభలో పోలీసులు మరికొందరు రైతులను అరెస్టు చేయటానికి ప్రయత్నించారని వెంటనే అరెస్టుల్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగాగ్రామసభల అనుమతులు లేకుండా పర్రిశమ యాజమాన్యం పర్రిశమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదన్నారు.కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదన్నారు.


**6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే రెవెన్యూశాఖ వద్ద నాలా పర్మిషన్**

పర్రిశమ కోసం 27 ఎకరాలు భూమి సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే రెవెన్యూ శాఖ దగ్గర నాలా పర్మిషన్ తీసుకున్నారని గుర్తు చేశారు రైతు సంఘం ప్రతినిధులు. పర్రిశమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు మూడెకరాలచొప్పునఇచ్చిన భూమి156 ఎకరాలుఉందని, ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని చెప్పారు. అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నధన్వాడ గ్రామం ముంపునకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కోసం సేకరించిన భూమి కూడా పర్రిశమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇరువురు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పర్రిశమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదన్నారు సుదర్శన్ రావు, టి సాగర్ . పర్రిశమతో తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని, తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపుతో పాటు 12 గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని సుదర్శనరావు,టి.సాగర్లు పేర్కొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించేవి మొక్కలే

## వన మహొత్సవం అనాదిగా వస్తున్న కార్యక్రమం
## మొక్కలు వేస్తున్నాం లెక్కలు చూడడం లేదు
## మానవ జీవనానికి మొక్కలే నాంది
## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

చీడికాడ నీలగిరి వార్తా ఉత్తరాంధ్ర బ్యూరో





పర్యావరణాన్ని పరిరక్షించేవి మొక్కలే అని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం లోని చీడికాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహొత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వన మహొత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వనమహొత్సవం అనాదిగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని, అయితే మొక్కలు నాటుతున్నమే కానీ లెక్కలు చూడడం లేదని ఎన్ని మొక్కలు మొలిచాయి ఎన్ని మొక్కలు చనిపోయాయి చనిపోయిన చోట మరో మొక్క నాటాలి అనే విషయాన్ని మర్చిపోవడం వల్ల పర్యావరణం పరిరక్షించుకోలేక పోతున్నామన్నారు. గతంలో పర్యావరణ పరిరక్షణకు అనేక రకాల మొక్కలు కోట్లాది రూపాయల వ్యయంతో నాటినప్పటికీ పర్యవేక్షణ కొరవడి పలుచోట్ల మొక్కలు చనిపోయాయి అన్నారు, మాడుగుల నియోజకవర్గంలో కే కోటపాడు మండలంలో మొక్కలు అధికంగా నాటుతున్నారని అదే విధంగా మిగిలిన మండలాల్లో సైతం మొక్కలు నాటాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఏమాత్రం స్థలం ఉన్న ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారే కానీ మొక్కలు నాటడం లేదని. కేరళలో అయితే ఇంటి నిర్మాణ అనుమతికి వెళితే పది మొక్కలు నాటాలని మొక్కలు నాటిన అనంతరం అనుమతులు ఇస్తున్నారని. ఆ చట్టాలు మన రాష్ట్రంలో కూడా అమలు జరిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీలో ఉన్న రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుకున్నట్లయితే పచ్చదనంతో పాటు చల్లని వాతావరణం నెలకొంటుంది అన్నారు. రహదారులకు ఇరువైపులా ఉపాధి హామీ సిబ్బందితో కలిసి అవెన్యూప్ ప్లాంటేషన్ అమలు చేయాలని చోడవరం అటవీ శాఖ రేంజ్ అధికారి రవివర్మకు ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని ఇచ్చే మొక్కలే కాకుండా ఇంటి ఆవరణలో పూల మొక్కలు, పొలాల్లో తలసాయనను అందించే మొక్కలను నాటినట్లయితే పచ్చదనం పెరగడమే కాకుండా వాతావరణం చల్లబడి గ్రామమంతా చల్లదనంగా మారుతుందన్నారు, అదే కాకుండా స్వచ్ఛమైన గాలి మానవాళికి, పశుపక్షాదులకు అందుతుందన్నారు,పచ్చదనం పెంపొందించుకున్నట్లయితే సకాలంలో వర్షాలు పడడమే కాకుండాభూసారం పెరగడంభూగర్భ జలాలు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి రాజగోపాల్ , ఉపాధి హామీ సిబ్బంది, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాడేరులో జనసేన నేతల సంబరాలు

### సుపరిపాలనకు ఏడాది!

### పీడ వీరగడ్డె ఏడాది!

### జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు

పాడేరు నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పాడేరు జనసేన పార్టీ కార్యాలయం నుండి పాడేరు పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలిలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ, బాణసంచా టపాసులు కాలుస్తూ డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి బాణ సంచా టపాసులు కాల్చి, పీడ విరగడై ఏడాది, సుపరిపాలన మొదలై ఏడాది, అనే నినాదాలతో హొరెత్తించారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలో జరిగిన సుపరిపాలన అంశాలు, అదే విధంగా గడిచిన వైసిపి హయంలో జరిగిన అరాచకాలు తెలియజేస్తూ వైకాపా పీడ విరగడైందన్నారు. రాక్షస పాలనకు అంతం పలికి ఏడాది పూర్తయిన సందర్భంలో, నరకాసురుని వద అనంతరం దీపావళి పండుగ నిర్వహిస్తారని అదేవిధంగా



వైకాపా ప్రభుత్వం పీడ విరగడైందన్న సంతోషంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ తెలిపారు. అరాచక పాలనకు చరమాంకం పలికి జూన్ 4 కు ఏడాది అని నియంత పోకడల నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను చక్కదిద్ది పట్టలెక్కించి పాలనలో పరుగులు పెట్టించి, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తూ, అంధకారంలోకి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టీ ఇది మంచి ప్రభుత్వం అనే విధంగా సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రానికి సిద్ధించిన మహర్దశకు, అరాచక పాలన అంతానికి ప్రతీకగా టపాసులు కాల్చి దీపావళి లాంటి వేడుక చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాల కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ పాడేరు నియోజకవర్గం కేంద్రం అయిన పాడేరులో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ



రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కొర్ర కమల్ హాసన్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, ఐటీ టీమ్ కో- ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్ సీనియర్ నాయకులు పాంగి. శివాజీ, కార్యనిర్వహణ సభ్యులు వంపూరు సురేష్, వీర మహిళ బొంకుల విజయ దుర్గలత పాడేరు మండల నాయకులు, ముదిలి. సుబ్బారావు, మదాల. నాగేశ్వర్రావు, మజ్జి సంతోష్ కుంచె. దేవేంద్రప్రసాద్, అయ్యప్ప పాత్రుడు, లంకెల పవన్, పాంగి. సత్తిబాబు, మజ్జి సత్యనారాయణ, తల్లే త్రిమూర్తులు, జనసేన శ్రేణులు క్రియాశీలక సభ్యులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో యోగ శిక్షణ నిర్వహించాలి: స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అమరావతి, ఉత్తరాంధ్ర బ్యూరో

అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీ ఉద్యోగులతో కలిసి "యోగాంధ్ర 2025" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న "యోగాంధ్ర 2025" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్యమంత్రి తో పాటు ప్రధానమంత్రి కూడా హాజరవుతారని చెప్పారు. ఈ మహా యోగకార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నపిల్లల నుండి ముసలివాళ్ల వరకు ప్రతి ఒక్కరూ ఈ కాలంలో పని వత్తిడి, జీవనశైలిలో మార్పుల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారనియోగా ద్వారా శారీరక మరియు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని, అందుకే ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇంతటితోనే కాక, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో ఇంటర్మీడియట్ స్థాయి వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ని కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మన ఆరోగ్యంతో పాటు మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ తో పాటు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు , సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం



మంచంగిపుట్టు. నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ సముదాయము లో పరిసరాలను శుభ్రపరిచి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సీతమ్మ, పాటిపోయిన సత్యనారాయణ ఉపాధ్యక్షులు కిలో సన్యాసమ్మ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలో బలరాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగత్ రాయి, కార్యదర్శి వి సూర్యనారాయణ మూర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ సిబ్బంది, తహసిల్దార్ నరసమ్మ ,వి చిన్నాన్న, ఎండిఓ టి సూర్యనారాయణ, పంచాయతీ పంచాయతీ కార్యదర్శి లు వై వెంకటేశ్వరరావు ఏపీఓ ఎంజిఎన్ఆర్జిఎస్, మండల ఇంజనీరింగ్ అధికారి చల్లా మురళీకృష్ణ పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





### డాక్టర్ రుబీనా

భీమదేవరపల్లి జూన్ 5 నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం రోజున మొక్కలు నాటడం వలనపర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రుబీనా అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వంగర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యం గా మొక్కలు నాటి, వాటిని సంరక్షించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణం, కాలుష్యరహిత సమాజాన్నిఅందించినవారమౌతమ న్నారు. భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక అనర్థాలు ఉన్నా యని సూచించారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు పరి సర ప్రాంతాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలోవైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## డీజిల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్న వివాహిత

ఎల్కతుర్తి జూన్05 నీలగిరి వార్త ప్రతినిధి



ట్రాక్టర్ కోసం తెచ్చిన డీజిల్ ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే సూరారం గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మి తన భర్త అయినటువంటి బచ్చు రామారావు తలకు మించిన అప్పులు చేసి మద్యానికి బానిసైనాడు ఎంత చెప్పినా తన భర్త మద్యం మానకపోవడంతో మానసికంగా కృంగిపోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం రాత్రి 7:30 గంటలకు ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకోగా ఆ బాధ భరించలేక కేకలు వేయగా చుట్టుపక్కల ఉన్నవారు వచ్చి 108 సహాయంతో ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాత్రి సుమారు 11:30 గంటలకు మృతి చెందింది కుమారుడు రోహిత్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి

### చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్

### ముగిసిన సిపిఎల్ 3.. విజేతలకు బహుమతులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



గ్రామీణ క్రీడలకు క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎల్ సీజన్ త్రీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడుతుందన్నారు గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు అనంతరం బహుమతుల దాత మర్రి రమేష్ నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్‌ను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి ప్రశాంత్ గౌడ్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో వారితోపాటు తిరుపతి, ప్రశాంత్, సతీష్, భూమయ్య, అనిల్ నాయక్, మరియు గ్రామస్తులు మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## నల్ల పోచమ్మ అమ్మ వారి ఆలయంలో పూజలు

### మొక్కుబడులు చేయించుకున్న కే. విద్యాసాగర్ రెడ్డి






నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 5 :

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎంపీ స్థానానికి, పి. సంజీవ రెడ్డిలు ఎమ్మెల్యే గాఎన్నికలో గెలవడంతో బోరంచ నల్ల పోచమ్మ అమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడుల ను చెల్లించుకున్నాడు. మానూర్ మండలంలోని అతిమ్యాల్ గ్రామానికి చెందిన విద్యాసాగర్ రెడ్డి గురువారం గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఎంతో సంతోషకర విషయమన్నారు కాగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి .సంజీవ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందాలని తను పోచమ్మ అమ్మ వారికి తను మొక్కుకున్నానని ఆయన అన్నారు. వారి గెలుపు పట్ల అమ్మ వారికి గురువారం మొక్కుబడులు చెల్లించుకున్నాడు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రామగుండం ఎమ్మార్వో దత్తు ప్రసాద్ రావు







పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నీలగిరి వార్త : జూన్ 5 :

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ప్రజా పాలనలో భాగంగా రామగుండం పట్టణంలోని 1వ డివిజన్ లో గల విలేజ్ రామగుండంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రామగుండం తహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు .ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో రైతులు ఎలాంటి భూమి సమస్యలు ఉన్న రైతుల వద్దకి అధికారులు వచ్చేసి సదస్సులు నిర్వహించి సమస్యను పరిష్కరిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు ప్రేమ్ కుమార్ మరియు రెవెన్యూ అధికారులు ఈశ్వర్, కోటేశ్వర్ రావు, శ్రీవాణి, చంద్ర శేఖర్, సంపత్ కుమార్, రాజేందర్, ఇంతియాజ్ మరియు సిబ్బంది , వార్డు ఆఫీసర్ సతీష్, ప్రజలు , రైతులు పాల్గొన్నారు.

## నీళ్లు తాగడానికి వెళ్లిన గేదె కరెంట్ షాక్‌తో మృతి..!!

### ప్రభుత్వ సహాయం కోరుతున్న రైతు కుమ్మరి నరసయ్య



పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 5 :

పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లె గ్రామానికి చెందిన రైతు కుమ్మరి నర్సయ్యకు చెందిన గేదె కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. నీళ్లు తాగడానికి వెళ్లిన సమయంలో ఎర్త్ వైర్ తగలడంతో గేదె అక్కడికక్కడే చనిపోయింది. ఈ గేదెకు సుమారుగా రూ. 50,000 మార్కెట్ విలువ ఉన్నట్టు అంచనా. ఈ అప్రతిష్ట ఘటనతో నర్సయ్య కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించింది. ఆదాయ మార్గాలు లేని ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని రైతు నర్సయ్య కోరుతున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



సాతెల్లి కుమ్మరి వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మరియు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎల్లారెడ్డి మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాగం, సాయిబాబా అశమొల్ల, సతేల్లి గ్రామ అధ్యక్షులు నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడెప్పుడా అని బీసీలు ఎదురుచూస్తున్న దేశవ్యాప్త కులగణన సర్వే షెడ్యూల్ ప్రకటన జరిగింది ఇక ప్రకటించాల్సింది బీసీ రిజర్వేషన్ బిల్లులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో త్వరలో చేపట్టనున్న జనగణనతో పాటుగా కులగణన చేపట్టాలని దేశ వ్యాప్తంగా బీసీ వర్గాలు, రాజకీయ బీసీ నేతలు సామాజికవేత్తలు మేధావి వర్గాలు ప్రభుత్వాలను కోరుతూ శాంతియుతంగా పలు ఉద్యమాలను చేపట్టడం జరిగిందని బీసీ జనాభా లెక్కలు ప్రభుత్వాల వద్ద లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి పరంగా ఉద్యోగ పరంగా సంక్షేమ పథకాల అమలు పరంగా తదితర రంగాలలో తీవ్ర నష్టం జరుగుచుండేనని వీటన్నిటికీ పరిష్కారం కులగణన ఒక్కటే అని భావించిన బీసీ వర్గాల విజ్ఞప్తుల మేరకు ఉద్యమాల మెరకు ప్రభుత్వం స్పందించి బీసీ కులగణన చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకొని కులగణనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించడం సంతోషకరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు విద్యా, ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు వేరు వేరుగా రెండు బిల్లులను పంపించడం జరిగిందని అట్టి బిల్లులకు చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం తెలుపాలని కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కులగణన సర్వే పారదర్శకంగా సంపూర్ణంగా శాస్త్రీయంగా చట్టబద్ధంగా పటిష్టవంతంగా చేపట్టాలని నరేందర్ కేంద్ర ప్రభుత్వంను కోరారు. నేడు సిఎం అధ్యక్షతన జరుగనున్న కేబినెట్ సమావేశంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల గురించి చర్చించాలని, వాటి ఆమోదం కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలాగ తగిన నిర్ణయాలు గైకొనాలని, చట్టబద్ధంగా శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించుటకు కేబినెట్లో నిర్ణయం తీసుకోవాలని పొలాస నరేందర్ మంత్రి వర్గాన్ని కోరారు.

# చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం

### శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామం నేను పుట్టిన ఊరు అని,నల్లగండ్ల చెరువు అభివృద్ధికి నగర మేయర్ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు మేలు చేస్తుందని అందులో భాగంగా నల్లగండ్ల చెరువు చుట్టూ ఉన్న సుమారు 25 వేల మంది ప్రజలు నల్లగండ్ల గ్రామ ప్రజలు,పరివాహక ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేసిన వారు అవుతామని,చేపట్టే చెరువు అభివృద్ధి పనులను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని నేడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన కౌన్సిలర్ సమాశంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ని కోరారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్..

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు తీవ్ర అస్వస్థత?



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, గురువారం మధ్యాహ్నం తీవ్ర అస్వస్థ తకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. మాగంటి గోపీనాథ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం. వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్‌కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# ఎదురుగట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు

### ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ రూరల్ ఎదురుగట్ల గ్రామంలో కోడం వరలక్ష్మి మరియు నరెడ్ల అనురాధ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు. మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్. పొన్నం మల్లేశం చంద్రగిరి ప్రకాష్ కోడం శ్రీనివాస్ నరెడ్ల సువర్ణ కోడం కనకయ్య హౌసింగ్ డిఈ కాజా ముజాఫర్ ఏఈ సాగర్ సెక్రెటరీ శ్యామల గంగాధర్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల వివాహాలకు పుస్తే,మట్టెలు అందజేత..

### వధువులకు చీరలను అందజేసిన శ్రీ కల్కి భగవాన్ ఆలయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త: సుందర్:**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మ్యాదరి స్వప్న నాగరాజుల కుమార్తె మ్యాదరి సదా,మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత వార్ పోషవ్వ అనుమబోయి ల కుమార్తె అమృతవార్ మహిత ల వివాహాలకు పుస్తె మట్టే లను, వధువులకు చీరలను శ్రీ కల్కి భగవాన్ ఆలయం ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఇప్పటివరకు 33 మంది ఆడపిల్లల వివాహాలకు అందజేయడం జరిగిందని,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,పార్శి కామ్ శెట్టి,ఎర్రం విజయ్ కుమార్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప,పబ్బు స్వప్న లు పాల్గొనడం జరిగింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది**
గురువారం వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీవారికి రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.
ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కొండంత.. అమలు చేసినవి గోరంత
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ పాలన రావాలని శ్రీవారికి మొక్కులు
తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వేకువ జామున వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్ లపై పడ్డారు అని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు. ప్రతి రంగాన్ని కుదెలు చేశారు అని విమర్శలు గుపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యింది అన్నారు. రైతులను, పింఛన్ దారులను, బీసీలతో పాటు సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రాష్ట్ర ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ సర్కార్ రావాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### గోశాలను పరిశీలించి కోడెల ఆరోగ్య వివరాలు వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు

### పాల్గొన్న అలయ ఈఓ వినోద్ వైద్య అధికారులు.





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని కోడేలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణల విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది పశుసంవర్ధక శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఆలయ ఈవో సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు చెప్పారు16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది కోడెల మృతి చాలా కలిసి వేసింది ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంతుంది ఇప్పటికే ఇంచుమించు 18 నుండి 20 కోడెలు ఆనరోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిపారు భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని చిన్న కోడెలను సమర్పించడంతో కొద్ది ఇబ్బంది తలుచుతుందని అధికారులు చెప్పడం జరుగుతుంది సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు కోడె మొక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక రాజన్న ఆలయం కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలి భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోంది మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది విశ్వాసాన్ని నమ్మకాన్ని కపడతాం. గోశాలలో జరిగే వాటిపై భక్తులు ఇతరులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకుడదు భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపి స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడేలకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టి తరవాత మిగితా వాటితో కలిపేల చర్యలు. రాబోవు రోజుల్లో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతాం రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కలిగించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి. మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతాం. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

# భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ

### నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు డా.రాపెల్లి శ్రీధర్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలొ గురువారం రోజున బీజేపీ పార్టీ సమావేశం లో పట్టణ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినప్పటి నుంచి ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి జాతర గ్రౌండ్‌కు సంబంధించిన బచ్చు వంశీకృష్ణకు బిజెపి పట్టణ కార్యదర్శి గా నియమించడం జరిగిందని తెలియజేశారు నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు ఈ సందర్భంగా బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కి జిల్లా అధ్యక్షులు రెడ్డబొయిన గోపి కి రాజన్న సిరిసిల్ల కాషాయ దళపతి ప్రతాప రామకృష్ణ కి పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు బిజెపి పార్టీ బలోపేతానికి అంకిత భావంతో సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

# సామాజిక సేవలో ముందుండే మహానుభావుడు..!!

### మంచి మనసున్న మహారాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్



**పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ : నీలగిరి వార్త : జూన్ 5 :**
భామల నాయక్ తండాలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. బాదావత్ గంగమ్మ, కీర్తిశేషులు రాములు మూడవ కుమార్తె అంజలి పవన్ తో వైవాహిక జీవితం ప్రారంభించిన . ఈ వేడుకలో తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడమే కాకుండా, వారి వివాహానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించి తన మంచి మనసును చాటుకున్నారు. సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే రాజు నాయక్ ఈ తరహా దాతృత్వంతో తిరిగి తన మార్గాన్ని మరోసారి నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు లక్ష్మీ – రాజు నాయక్, పెళ్లికూతురు తల్లి రాజేశ్వరి, అంజి, తండా పెద్దమనిషి మంజినాయక్ నాయక్ తదితరులు పాల్గొని కొత్త దంపతులకు ఆశీర్వాదాలు పలికారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గంగాభవాని పార్వతి రాజరాజేశ్వరుని కళ్యాణం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు
కళ్యాణంలో పాల్గొని, దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మూలవాగులో కొలువైన శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ గంగాభవాని పార్వతి రాజరాజే శ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవోపే తంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి అమ్మవారికి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లికి కళ్యాణం తో పాటు బోనాలు సమర్పించి ఈ ప్రాంత ప్రజలందరూ పాడిపంటలతో ఆరోగ్యంతో ఉండాలని వర్షాలతో నీటి ఎద్దడి లేకుండా చూడాలని గంగపుత్రులు మొక్కును చెల్లించుకున్నారు. ఈ కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలతో పంటలు సమృద్ధిగా కురవాలని గంగాభవాని తల్లి దయతో వేములవాడ పట్టణ అభివృద్ధికి నేను సిద్ధంగా ఉన్నానని గంగమ్మ గుడి కి వెళ్లే రహదారి బాగోలేదని, బ్రిడ్జి నిర్మాణానికి కట్టుబడి ఉన్నానని త్వరలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని హామీ ఇచ్చారు. గంగా భవాని కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన గంగపుత్ర కుల బాంధవులు, భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గంగపుత్ర సంఘం నాయకులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పరీషయ్య, సొసైటీ సంఘం అధ్యక్షులు పంపరి శంకర్ కూర దేవయ్య పంపరి దేవయ్య పంపరి అశోక్



కూర పరీషయ్యా పూస రమేష్ కూర లక్ష్మణ్ పంపరి గోపాల్ పంపరి అంజయ్య కూర అనిల్ దివిటి శంకర్ దివిటి గణేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్‌కి ఉద్యమకళాకారుల వినతి పత్రము


**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి వినతి పత్రమును అందజేశారు
వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమ కళాకారుల వినతి పత్రమును వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పొలిటికల్ అఫ్ఫైర్స్ కమిటి మరియు డిలిమిటేషన్ కమిటి మెంబర్ ఆది శ్రీనివాస్ కి ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి వినతి పత్రమును అం దచేయడం జరిగింది అనంతరం యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ఆదేశ అనుసారమేరకు ఏమ్మెల్యే కి తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు 250 గజాల ఇంటి స్థలం 25000 వేల పెన్షన్ సౌకర్యము కల్పిస్తామని ఆరు గ్యారంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగింది ఆ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు ఫోరం తుఫాన్ టీయుఎఫ్ కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ముఖ్య పాత్ర పోషించడం జరిగింది మీరు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తున్నందుకు ధన్యవాదములు అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము


**హామీలు**



1) కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలి 2) సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాస్ పథకంలో 20% శాతం కోట కళాకారులకు ఉద్యమకారులకు కేటాయించాలి 3) తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి
4) తెలంగాణ సాంస్కృతిక సారధిలో కళాకారులకు 1000 ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించి ఉద్యమ కళాకారులకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరుచున్నాము అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేస్తానని ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు నా వంతు పూర్తి సహకారాలు సహాయం చేస్తానని తెలియజేశారు అనంతరం ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు మాట్లాడుతూ మా కళాకారులకు మీ వంతు సహాయం చేయాలని మా కళాకారుల మీద మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే గారిని కోరుతూ కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమం నందు ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బోజ్జ కనకయ్య, కళాకారుల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య, కళాకారుల ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు బుర్రి శంకరయ్య హనుమకొండ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ వేములవాడ నృత్య కళాకారుల ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ ఎర్ర రవిరాజా మామిండ్ల సత్తయ్య దొంగరి లక్ష్మీ రాజం పుల్కం లచ్చయ్య నేరెళ్ల ముత్యం గౌడ్ నాగరాజు భూత అంజగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మహిళా కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
రాష్ట్ర కమిటి
సెల్ : 7702877493, 9347237778
వినతి పత్రం

## కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016 రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు నేడు మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల వీరయ్య -లక్ష్మమ్మ ల కుమార్తె మౌనిక వివాహం దేవరకొండ కు చెందిన సురేష్ తో జరిగింది ఈవివాహానికి హాజరై కానుకను అందించారు.వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు ఆయానవెంట మాజీ ఉప సర్పంచ్ వెంకట్. గ్రామస్తులు.కొర్ర శ్రీకాంత్. స్వామి. మల్లేష్. నాగరాజు.ప్రభు. అంజయ్య. పెంటయ్య. రమేష్ మల్లయ్య.రాజు. కాశయ్య. ప్రవీణ్. తదితరులు ఉన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

### ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

నీలగిరి వార్త, సూర్యాపేట:-



ఎటువంటి వేతనాలు లేకుండా అహర్నిశలు ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సచివాలయం మీడియా పాయింట్ లో ప్రత్యేకంగా నిర్వహించబోయే సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నారని వారందరినీ దృష్టిలో పెట్టుకొని అత్యంత పేదరికం అనుభవిస్తున్న జర్నలిస్టులను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించాలని అదేవిధంగా పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసు భరోసా కార్డులు ఇవ్వాలని తెలిపారు. ఇంతే కాకుండా అక్కడక్కడ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తమ అసోసియేషన్ ఖండిస్తుందని జర్నలిస్టులకు తగిన రక్షణ ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నియోజకవర్గాలలో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాకేష్ కుమార్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు సి.ఎమ్.ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలి

### లేనిచో కఠిన చర్యలు తీసుకోబడును-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

పై విషయానుసారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మిల్లర్లు సి ఎమ్ ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు. ఐ డి ఒ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం రబీ 2023-24 27 జూలై 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ %ం% రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆదుకున్న నాయకులు

నీలగిరి వార్త: జిల్లా ప్రతినిధి:-



తాళ్లరామడుగు సిరికొండ మండలంలో ఒక బీద ఇంటి అమ్మాయి కి బచ్చు పురుషోత్తం గుప్తా కళ్యాణ మండపంలో సీతారామచంద్రస్వామి ఆలయం దగ్గర ఈరోజు అంగరంగ వైభవంగా ఫ్రీగా పెళ్లి చేసి ఇవ్వడం జరిగినది 400 మంది భోజనాలు పెడుతూ వస్తే మట్టెలు అట్టు వస్త్రాలు బ్రాహ్మణోత్వంలో ప్రతి రూపాయి దాతల సాయంతో ఘనంగా పెళ్లి చేయడం జరిగింది. ఇది మీకు తెలపడానికి చాలా సంతోషిస్తున్నాము మా యొక్క గ్రూపు పెళ్లి లే కాకుండా ఇతరాతన సేవా కార్యక్రమాలు ఎప్పుడు చేస్తున్నామని చేస్తుంటామని మీకు తెలియజేయడం ఆనందదాయకం. ఈ కార్యక్రమంలో మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కొవ్వూరి జగన్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, జాంగా పాళ్లే రవికుమార్ గుప్తా ,మహంకాళి విజయ్ గుప్తా పార్శి కృష్ణ గుప్తా బచ్చు పురుషోత్తం గుప్తా.

## ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవం





నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రతిష్టించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం దేవాలయంలో బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివ రామ కృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మి గణపతి, క్షేత్రపాలక ఆంజనేయ స్వామి, సంతాన నాగదేవత ,మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు అలంకరణలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో సామూహికంగా కుంకుమార్చన పుష్పార్చన, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర, లలిత, గణపతి హెూమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలిదే అశోక్, కమిటీ సభ్యులు దేవర్శెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, మహంకాళి ఉపేందర్, గోపారపు రాజు, బ్రాహ్మండ్లపల్లి నాగమణి, కర్నాటి సూర్యకళ ,కక్కిరేణి పద్మ, మహంకాళి కవిత, ముదిరెడ్డి ప్రభావతి,గోపారపు స్వరూప రాణి, బచ్చు నీరజ, ఓరుగంటి కనకరత్నం, జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ గోమాత పేరుతో సూర్యాపేట జిల్లాలో నిరసన

నీలగిరి వార్త, సూర్యాపేట:-




తెలంగాణ ప్రభుత్వం గోరక్ష చట్టాలు అమలు పరచడంలో విఫలం అయినందుకు నిరసనగా,గోరక్ష కార్యకర్తలపై గుండాల దాడికి నిరసనగా,తెలంగాణ పోలీసులు గోరక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడానికి నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ గోమాత పేరుతో నిరసన కార్యక్రమానికి పిలుపును ఇచ్చింది.

ఇందులో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం నుంచి శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం వరకు గోవులతో కలిసి విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాదయాత్ర ను చేపట్టారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర సహ సంయోజక్ కన్నెబోయిన వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గోరక్షకులపై వేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

విశ్వహిందూ పరిషత్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్ మాట్లాడుతూ హిందువులు దేవతగా భావించే గోమాతను అక్రమ రవాణా చేస్తూ మాంసం గా అమ్మడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని, గో అక్రమ రవాణాకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ పసునూరి దినేష్ బాబు, చలమల నరసింహా, చింత వెంకన్న, చంద్రావతి గారు, దేవిక గారు,శ్రీరంగం రాము, తొనూకునూరి సంతోష్ పున్నం సందీప్, బైరు విజయకృష్ణ, బాలకృష్ణ, ధరవత్ ఉపెందర్,తల్లాడ కృష్ణమూర్తి, కందిబండ సూరయ్య, పల్స సైదులు, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణం పై అవగాహన ర్యాలీ





నీలగిరి వార్త/ జూన్ 5/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అడవి క్షేత్రాధి కార్యాలయం మిర్యాలగూడ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణం పై అవగాహన ర్యాలీ నిర్వహించబడినది. ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ యొక్క ఉపయోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం పాటు పర్యావరణ పరిరక్షణ పై శ్రద్ధ పెంచడం జరిగింది. ఈ ర్యాలీలో అటవీశాఖ అధికారులు, స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. ర్యాలీ ఉదయం 9 గంటలకు అనే క్షేత్రాధి కార్యాలను నుండి ప్రారంభమైనది. మిర్యాల నగరంలో ర్యాలీ సాగినది పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ రైతు జీవన విధానాలపై సందేశాలు ప్రజలకు తెలియజేశారు. అడవి క్షేత్రాధి కార్యంలో సిబ్బంది పర్యావరణ ప్రేమికులతో మొక్కలు నాటారు. వెంకటాద్రిపాలెంలో ఉన్నటువంటి కేంద్రీయ విద్యాలయంలో కూడా ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడంలో పాటు పర్యావరణం పై ఫీజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో మిర్యాలగూడ గౌతం, ఎఫ్ ఎస్ ఓ సంతోష్ కుమార్,ఎఫ్ ఎస్ ఓ దామరచర్ల అశోక్ రెడ్డి,ఎఫ్బి విక్రమ్, కవిత,ముఖేష్, మమత, ప్రీతి, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నిబంధనలు ప్రకారం ఎరువులు విత్తనాల విక్రయం.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి**

**సేల్స్ స్టాక్ రిజిస్టర్ లలో తేడా ఉన్న శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ**

**రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి**

**నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లాలో ఎరువులు విత్తనాలు నిబంధనలు ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారులను విక్రయదారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్ విత్తనాలు శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు విత్తనాలు విక్రయ దుకాణాలను గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు పట్టణంలోనే దుకాణాల్లో విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు దుకాణం లోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాములో ఎరువులు లేనట్లు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించని యెడల ఈ షాపును సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారిని ఆదేశించారు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం వేములవాడ డివిజన్ వ్యవసాయ అధికారి రామారావు వేములవాడ ఏఓ సాయి కిరణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సకారం



గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి మే 5:

కాంగ్రెస్ తోనే పేదల ఇంటి కల సకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ అన్నారు. గురువారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా పట్టాల పంపిణీ చేశారు. అనంతరం గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో మీడియాతో రమేష్ మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, మునుగోడు ప్రజల గోడు తీర్చడానికే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాలంటే మంత్రి పదవి దక్కితే రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా మునుగోడు నిలుస్తుందని ప్రజల ఆకాంక్షగా భావిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి రాజగోపాల్ రెడ్డిసహకారంతో సాధ్యమవుతుందన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

నాంపల్లి నీలగిరి వార్త జూన్,05:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు మండలంలో గురువారం చేపట్టిన భూ సమస్యల దరఖాస్తులు దామెర 43 గట్లమల్లేపల్లి 31రైతుల నుంచి మూడవ రోజు కలిపి 74 దరఖాస్తులను రైతులు సమర్పించినట్లుతహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులు జూన్ 3 నుండి 20 వరకు జరుగుతాయని, రైతులకు ధరణి లో ఉన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారుఅన్నారు.

## గ్రామదేవతలకు ఘనంగా బోనాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



సదాశివనగర్ మండలం లోని భూంపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామ దేవతలకు బోనాలు తీసినట్టు గ్రామస్తులు తెలిపారు నల్ల పోచమ్మ ముత్యాలమ్మ పోచమ్మ మైసమ్మ నాయకమ్మ ఘనంగా బోనాలు నిర్వహించారు అందులో భాగంగా గ్రామంలో ప్రతి ఇంట నుండి బోనం తీస్తారని తెలిపారు దర్భంగా మహిళలు ఉపవాసంతో ఉంటూ బోనం నెత్తిన పెట్టుకొని శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతల నైవేద్యాలు సమర్పించి ముక్తులు చెల్లించుకున్నారు గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని వర్షాలు బాగా కురవాలని పాడిపంట పిల్ల పాపలందరూ బాగుండాలని వేడుకున్నారు. గ్రామ కుల దుస్తులు పెద్దలు వివిధ పార్టీ నాయకులు మహిళ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించండి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్షులతో న్యాయవాదుల సమస్యల పై సమావేశాన్ని గురువారం హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి గారికి కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ వినతి పత్రం అందచేశారు.బార్ కౌన్సిల్ తరపున న్యాయవాదు లకు డెత్ బెనిఫిట్స్ ఆరు లక్షలు నుండి 20లక్షలకు పెంచాలని, హెల్త్ కార్డుల పరిమితి 2లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, అదేవిదంగా నోటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని తదితర సమస్యలు పై వినతి పత్రన్ని అందజేశారు.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సీఐ రవీంద్ర నాయక్ ,ఎస్సై బుజ్జ మహేష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఎల్లారెడ్డి సీఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారము శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి 50 మంది పోలీసులతో రెండు షిఫ్టుల్లో ఈ మూడు రోజులు పని చేస్తారని. ఎవరన్నా అల్లరి మూకలు శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా వారికి సింహసప్నంలా మేముంటామని. ఎవరికి ఎక్కడ ఇబ్బంది జరిగిన 100 కి గాని, సిఐ కి, గాని ఎస్సై కి, గాని ఫోన్ చేయాలని ఎల్లారెడ్డి సిఐ రవీంద్రనాయక్ ఎల్లారెడ్డి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ పలువురు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# బక్రీద్ సందర్భంగా మట్టేవాడ ఈదుగాను సందర్శించిన ఏసిపి నందిరాం నాయక్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బక్రీదు పర్వదిన సందర్భంగా మట్టవాడ ఈదుగాను సందర్శించిన సందర్శించిన ఏసీబీ గారు మున్సిపాలిటీ అధికారులు ఈదుగా నిర్వహణ అధికారులు ఈదుగాకు వచ్చేటటువంటి ప్రార్థనలకు వచ్చేటటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్లతో పాటు వాళ్లు సురక్షితంగా వచ్చి పిల్లలకు చేరేవరకు ప్రార్థనలు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు బక్రీదు పర్వదిన సందర్భంగా ఇళ్లలో నుంచి వచ్చేటటువంటి వీధులలో వచ్చేటటువంటి వేస్ట్ మెటీరియల్స్ ఎలాంటి ప్లాస్టిక్ బ్యాగ్స్ అందజేయాలి వాటిని ట్రాక్టర్ల ద్వారా ఎలా శుభ్రం చేసి తరలించాలి అనే విషయం మీద కూడా మున్సిపల్ అధికారులతో చర్చించడం జరిగినది అన్ని మతాల పెద్దలను రిక్వెస్ట్ చేయునది ఏమనగా ఏదైనా సమస్య ఉన్నట్టయితే వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలి పోలీసు వారు మీకు 24 గంటలు మీ సేవ కోసం అందుబాటులో ఉంటారని మీయొక్క సున్నితమైన వాతావరణాన్ని కాపాడుకోవడంలో కట్టుబడి ఉంటారని తెలియజేశారు.

# వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



హైదరాబాద్ గాంధీభవన్ నందు నేడు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణం, ప్రభుత్వ పథకాల ప్రచారంపై విశ్లేషణ పార్టీకి పట్టుకొమ్మలాంటి నాయకులను,నేతలకు సముచిత స్థానం స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో కొత్త పాత కలయికతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రచారం చేసే తదితర అంశాలపై చర్చించారు.

ఈ సమావేశంలో ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ , కొరివి పరమేష్ పటేల్, జిల్లా సీనియర్ నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని సంరక్షించండి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.

## పర్యావరణ దినోత్సవం సందర్భం గా అవగాహన ర్యాలీ.



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని సంరక్షించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5)ను పురస్కరించుకొని మెప్మా బల్దియా శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో హన్మకొండ లోని అంబేద్కర్ జంక్షన్ నుండి పబ్లిక్ గార్డెన్ లోని నేరేళ్ళ వేణుమాధవ్ ఆడిటోరియం.వరకు నిర్వహించ తలపెట్టిన అవగాహన ర్యాలీ నీ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త ను వేరు చేసి అందించాలని ప్లాస్టిక్ ను విడనాడి బట్ట జూట్ సంచులను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవ థీమ్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని సూచించడం జరిగిందని అందుకు అనుగుణం గా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి.ఎం.హెచ్.ఓ. డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్ వెంకన్న ధరమ్ సింగ్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆదుకున్న నాయకులు

నీలగిరి వార్త: జిల్లా ప్రతినిధి:-

తాళ్లరామడుగు సిరికొండ మండలంలో ఒక బీద ఇంటి అమ్మాయి కి బచ్చు పురుషోత్తం గుప్తా కళ్యాణ మండపంలో సీతారామచంద్రస్వామి ఆలయం దగ్గర ఈరోజు అంగరంగ వైభవంగా ఫ్రీగా పెళ్లి చేసి ఇవ్వ డం జరిగినది 400 మంది భోజ నాలు పెడుతూ వస్తే మట్టెలు అట్టు వస్త్రాలు బ్రాహ్మణోత్వంలో ప్రతి రూపాయి దాతల సాయంతో ఘనంగా పెళ్లి చేయడం జరిగింది. ఇది మీకు తెలపడానికి చాలా సంతోషిస్తున్నాము మా యొక్క గ్రూపు పెళ్లి లే కాకుండా ఇతరాతన సేవా కార్యక్రమాలు ఎప్పుడు చేస్తున్నామని చేస్తుంటామని మీకు తెలియజేయడం ఆనందదాయకం. ఈ కార్యక్రమంలో మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కొవ్వూరి జగన్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, జాంగా పాల్లే రవికుమార్ గుప్తా ,మహంకాళి విజయ్ గుప్తా పార్శి కృష్ణ గుప్తా

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భూభోతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కార మవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని కాపుల కనపర్తి , పల్లారుగూడెం గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు గురువారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా భూసమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తా మన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అంతం చేద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



## డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని ప్లాస్టిక్ వాడకము తగ్గించడం, పునర్ వినియోగము, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణం పై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విచ్చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారి ని యంత్రించుకో లేకపోతే భు,జల, వాయు అన్ని రకాల కాలుష్యాలు ఏర్పడి మానవ మనుగడకే పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ 80 మైక్రాల కన్నా తక్కువ మందంగల బ్యాగులను( కవర్స్ ను ) వాడొద్దని మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షించి భావితరాలకు ఒక మంచి వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని కోరారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ ఉద్యమకారిణి డాక్టర్ గిరిజారాణి, గన్ పూర్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ బిక్షపతి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్, ఎస్ సంజీవ ,అశోక్ వాలంటీర్లు నికిత ,శ్రావ్య, రాజశ్రీ, రాజేశ్వరి, దేవి శ్రీ ప్రసాద్, ,సాకేత్, సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతవరణంలో బక్రీద్ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం శాంతి పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ట్రై సిటి పరిధిలోని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో ముందుగా వివిధ మత పెద్దలు మాట్లాడుతూ వరంగల్ నగరంలో అన్ని మతాల వారు ఐక్యమత్యంతో ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుంటామని, పండుగల సందర్బంగా ఎలాంటి సమస్యలు రాకుండా పోలీసులకు పూర్తి సహయ సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్బంగా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యచరణ ప్రణాళికను పోలీస్ అధికారులతో చర్చిండం జరిగిందని. ప్రతి ఏడాది జరిగినట్టే ఈ ఏడాది కూడా ప్రశాంతంగా బక్రీద్ జరుగుకుందాం. కాని ప్రధానం ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మద్దొని, ఇలాంటి వదంతులు మీ దృష్టికి వస్తే పోలీసులను సంప్రదించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో ఎవరైన సోషల్ మీడియా వదంతులు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఎవరైన చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడతున్నట్లుగా సమాచారం వుంటే పోలీసులకు తెలియజేయండి వారిపై చర్యలు తీసుకుంటామని, గతంలో ప్రజల నుండి పిర్యాదుల అధారంగా ఏడాది అలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. గ్రేటత్ మున్సిపల్ కమిషనర్ మట్లాడూతు పండుగ వేళ జంతు వ్యర్థాలను తరలించేందుకు ఉదయం నుంచే ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ వాహనాలను వినియోగించడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ హజ్ కమీటీ చ్కైర్మెన్ ఖుస్రూపాషా, తెలంగాణ ఆర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మతో పాటు, పశుసంవర్థక శాఖ జాయింట్ డ్కైరక్టర్, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గోన్నారు.

# బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు



## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే

## ఎన్ ఐ యు ఏ ప్రతినిధులతో సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు.గురువారం జిడబ్ల్యూఎంసీ కార్యాలయంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ ఎన్ ఐ యు ఏ ప్రతినిధులతో నగరంలో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించడానికి అధ్యయనం చేయడం ఎం ఏ యు ఒప్పందం కుదుర్చుకోవడం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి) ఏర్పాటు చేయడం, మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ తదితర అంశాలపై చర్చించారు.దీనికి సంబంధించిన డిపిఆర్ రూపొందించి తదుపరి చర్యల నిమిత్తం పంపడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు .ఈ సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ కన్సల్టెంట్ వినేష్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, బల్దియా ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన కార్యకర్త పార్థివ దేవానికి శ్రద్ధాంజలి ఘటించిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ అంబేద్కర్ కాలనీ లో బిజెపి బూత్ అధ్యక్షులు మంద క్రాంతి కుమార్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

# కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సకారం



గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి మే 5:

కాంగ్రెస్ తోనే పేదల ఇంటి కల సకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ అన్నారు. గురువారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా పట్టాల పంపిణీ చేశారు. అనంతరం గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో మీడియాతో రమేష్ మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, మునుగోడు ప్రజల గోడు తీర్చడానికే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాలంటే మంత్రి పదవి దక్కితే రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా మునుగోడు నిలుస్తుందని ప్రజల ఆకాంక్షగా భావిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి రాజగోపాల్ రెడ్డిసహకారంతో సాధ్యమవుతుందన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

నాంపల్లి నీలగిరి వార్త జూన్,05:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు మండలంలో గురువారం చేపట్టిన భూ సమస్యల దరఖాస్తులు దామెర 43 గట్లమల్లేపల్లి 31రైతుల నుంచి మూడవ రోజు కలిపి 74 దరఖాస్తులను రైతులు సమర్పించినట్లుతహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులు జూన్ 3 నుండి 20 వరకు జరుగుతాయని, రైతులకు ధరణి లో ఉన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారుఅన్నారు.


# గ్రామదేవతలకు ఘనంగా బోనాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



సదాశివనగర్ మండలం లోని భూంపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామ దేవతలకు బోనాలు తీసినట్టు గ్రామస్తులు తెలిపారు నల్ల పోచమ్మ ముత్యాలమ్మ పోచమ్మ మైసమ్మ నాయకమ్మ ఘనంగా బోనాలు నిర్వహించారు అందులో భాగంగా గ్రామంలో ప్రతి ఇంట నుండి బోనం తీస్తారని తెలిపారు దర్శంగా మహిళలు ఉపవాసంతో ఉంటూ బోనం నెత్తిన పెట్టుకొని శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతల నైవేద్యాలు సమర్పించి ముక్తులు చెల్లించుకున్నారు గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని వర్షాలు బాగా కురవాలని పాడిపంట పిల్ల పాపలందరూ బాగుండాలని వేడుకున్నారు. గ్రామ కుల దుస్తులు పెద్దలు వివిధ పార్టీ నాయకులు మహిళ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలు పరిష్కరించండి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్షులతో న్యాయవాదుల సమస్యల పై సమావేశాన్ని గురువారం హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి గారికి కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ వినతి పత్రం అందచేశారు. బార్ కౌన్సిల్ తరపున న్యాయవాదు లకు డెత్ బెనిఫిట్స్ ఆరు లక్షలు నుండి 20లక్షలకు పెంచాలని, హెల్త్ కార్డుల పరిమితి 2లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, అదేవిదంగా నోటరీ నోటిఫికేషన్ ఇవ్వాలని తదితర సమస్యలు పై వినతి పత్రన్ని అందజేశారు.